## విద్యార్థులకు పరుగుపందెం



విద్యార్థులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని విద్యార్థినీ, విద్యార్థులకు 3 కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు జె.సి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

## జనసేన నాయకునికి ఘనస్వాగతం

**యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త**



టిసి వరుణ్‌ను సన్మానిస్తున్న సునీల్‌కుమార్

ఉమ్మడి అనంతపురం జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు జిల్లా వ్యాప్తంగా నాయకులు, జనసైనికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాడికి మండల జనసేన కన్వీనర్ కోడి సునీల్‌కుమార్ టిసి వరుణ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిసి వరుణ్‌కు నామినేటెడ్ పోస్టు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శులు దస్తగిరి, శివకుమార్, వెంకటేష్, మధు ఆచారి, గుండ్లశివ, నాగభూషణం, జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందచేస్తున్న దృశ్యం

**యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని నగరూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తాడిపత్రి పట్టణానికి చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు 10వతరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. 11,800 రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు అందచేసినట్లు ప్రధానోపాధ్యాయులు కుళ్లాయప్ప తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కౌసర్‌బేగం, సవేరా, ప్రశాంతి, లలిత, సువర్చల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బాలల దినోత్సవం



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

**యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలచెరువు గ్రామంలోని సివిఆర్ పాఠశాల కరస్పాండెంట్ లారెన్స్‌బాబు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మన దేశ తొలి ప్రధాని పండిట్ జవర్‌లాల్ నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టమని, పిల్లలు దేవునితో సమామన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు ఆయన వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పలు సినీ గీతాలకు నృత్యాలు చేశారు. యాడికి విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, గ్రంథాలయ అధికారి మధు, రాయలచెరువు న్యూ వికాస్ పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన దేశానిక చేసిన సేవలను కొనియాడారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని ఎంఇఒ నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.రవికుమార్‌నాయుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగుపండిట్ కె.శివరామిరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి.సూర్యనారాయణరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మొక్కజొన్న పంట

**పుట్లూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలో గురువారం గాలివాన బీభత్సానికి గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి అనే రైతు 6 ఎకరాల్లో సాగుచేసిన



మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. దీంతో దాదాపు 4 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## పెట్రోల్‌బంకును పరిశీలించిన ఆర్డీఓ



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

**యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రం యాడికి - రాయలచెరువు ప్రధాన రహదారి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్‌బంకును గురువారం ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట యాడికి తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్ మారుతి, తదితరులు వున్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

**పుట్లూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యావసరధరలు తగ్గించాలని ప్రజాపోరులో భాగంగా గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముంధు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూరి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచమంటూనే కూటమి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై 20 వేల కోట్ల భారం మోపిందన్నారు. స్మార్ట్‌మీటర్లను బిగించే ప్రయత్నాలను రద్దు చేయాలన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి పగలగొట్టాలని పిలుపునిచ్చి ఇప్పుడు స్మార్ట్ మీటర్లను బిగించడం సరికాదన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటచౌదరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, జె.పెద్దయ్య, టి.ఆదినారాయణ, అన్నయ్య, రైతులు రంగస్వామి, సుధాకర్, శ్రీనివాసులురెడ్డి, నాగేంద్ర, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంటకసుబ్బయ్య మృతికి సంతాపం



సంతాపం వ్యక్తం చేస్తున్న దృశ్యం

**యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని చందన గ్రామానికి చెందిన దివంగత సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ బిసి రామప్ప తనయుడు సిపిఐ సీనియర్ కార్యకర్త అయిన కామ్రేడ్ వెంకటసుబ్బయ్య బుధవారం మృతి చెందారు. దీంతో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, రైతు సంఘం నియోజకవర్గం నాయకులు ఓబిరెడ్డి, సిపిఐ నాయకులు కలిసి వెంకట సుబ్బయ్య మృతికి గురువారం ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య భార్య పుల్లమ్మ, కుమారులు బిసి రామప్ప, సాయినాథ్, ధనుంజయ, మురళీకృష్ణ, చందన రజక సూరప్ప, రజక వెంకటలక్ష్మయ్య, రజక బులికొండ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిపోయిన వరి పంట



తడిసిపోయిన వరి పంట

**యల్లనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

అకాల వర్షంతో చేతికి వచ్చిన వరి పంట నేలవాలింది. మరికొన్ని చోట్ల కోసి కుప్పలు వేసిన వరి పంట నానిపోయింది. దీంతో వరి పంట సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టంవాటిల్లింది. అంతేకాకుండా పలువురు రైతులు కోసిన వరి గడ్డిని అమ్ముకోవడానికి వుంచుకోగా వర్షం కారణంగా వరిగడ్డి తడిసిపోయింది. ఫలితంగా రైతులకు గడ్డి డబ్బులు కూడా రాని పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షం కారణంగా కళ్ల ముందే తడిసిపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



బహుమతులు అందచేస్తున్న ఎంఇఒ

**తాడిపత్రిటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి నాగరాజు హాజరయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా స్కూల్ నిర్వాహకులు నిర్వహించిన పాటల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఇఒ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ, సురేష్‌లు మాట్లాడుతూ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు.

## అట కెక్కిన ఉపాధి హామీ పథకం

**ముదిగుబ్బ, నవంబర్14, ప్రభాతవార్త**

ఎంతో అట్టహాసంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అనంతపురం జిల్లాలోని బందలేడు గ్రామంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. అయితే ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న అధికారుల నిర్లక్ష్యం కూలీలకు శాపంగా మారింది ఉపాధి హామీతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూలిపనే చేసుకునే వారికి కొంత బాసటగా ఉండేదని అయితే ప్రస్తుతం ఉపాధి కల్పించకపోవడంతో మండలంలోని కూలీలు నిరాశకు గురవుతున్నారు ఇంతవరకు మండలంలో ఏ ఒక్క పంచాయతీకి ఫీల్డ్ అసిస్టెంట్ లను నియమించకపోవడంతో ఉపాధి పనులు స్తంభించిపోయాయి . అయితే ముదిగుబ్బ మండలంలో నేటికీ పనులు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీలకు న్యాయం చేయాలని పలువురు రైతు సంఘాల నేతలు కూలీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కెజిబివి ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు మాటేమిటి..?



మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

**నంబులపూలకుంట, నవంబర్ 14 ప్రభాతవార్త**

కెజిబివి పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే ఎంటిఎస్‌ను (మినిమం టైమ్ స్కేల్) అమలు చేసి, ప్రతి కెజిబివికి వార్డెన్ పోస్ట్ మంజూరు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టియు సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు విద్యలో ముందుండాలని అహర్నిశలు శ్రమిస్తున్న కెజిబివి ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. ఎంటిఎస్ అమలు కోసం గత ప్రభుత్వం 24, 40, 5 జీవోలను జారీ చేసినప్పటికీ అమలులో అడుగు ముందుకు పడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామానుజులు యాదవ్ మాట్లాడుతూ.. కాలయాపనం లేకుండా తక్షణమే కెజిబివి ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా కౌన్సిలర్ రమణానాయక్, మురళీ, సందీప్, రహీం, ఎస్‌టియు కదిరి డివిజన్ కెజిబివి కన్వీనర్ రూపారాణి, పావని, అరుణ, పార్వతి, స్వాతి, శోభ, శ్రీలత, రుద్రమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కదిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గ్రంథాలయ అధికారి

పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ శాఖ అధికారి కృష్ణకిషోర్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి గ్రంథాలయ శాఖ అధికారి పాఠకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది ఖాంద్ బాషా, పాఠకులు పాల్గొన్నారు.

## వశిష్ట పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



మెమెంటోలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**ఓబులదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొండకమర్ల సర్కిల్ సమీపంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ పిట్ట శివశంకర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇరువురు కలిసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డిని కరెస్పాండెంట్ శివ శంకర్ రెడ్డి శాలువా కప్పి పూల మాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గంగాద్రి , ఉపాధ్యాయులు నళిని ,పవిత్ర, షర్ఫున్, మోహన్ రెడ్డి ,అశోక్, రెడ్డి రమణ, మహేష్, రాంబాబుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికీ క్యాన్సర్ పరీక్ష కార్యక్రమం ప్రారంభం

**నంబులపూలకుంట, నవంబర్ 14 ప్రభాతవార్త**



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అందరికి క్యాన్సర్ పరీక్ష ఎన్‌సిడి సిడి 3.0 ప్రోగ్రాం మండల వ్యాప్తంగా నేడు ప్రారంభించడం జరిగింది. డాక్టర్ ఆసియా కొత్తపల్లి పంచాయితీ దిగువ తూపల్లిలో ఈ ప్రోగ్రాంని ప్రారంభించి పర్యవేక్షించారు. 18సంవత్సరాలు పైబడిన అందరికీ పరీక్షలు చేస్తారు. ఇందులో ముఖ్యంగా క్యాన్సర్ అందులో నోటి, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌ని పరీక్షిస్తారు అలాగే దీర్ఘకాలిక వ్యాధులు బిపి షుగర్‌ని కూడా పరీక్షిస్తారు.

## గ్రంథాలయంలో బాలల దినోత్సవం

**నల్లమాడ నవంబర్ 14 ప్రభాతవార్త,**



బాలల దినోవత్సవాన్ని జరుపుకుంటున్న శకుంతలబాయి

స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని లైబ్రేరియన్ శకుంతలబాయి ఆధ్వర్యంలో గురువారం బాలలదినోత్సవాన్ని నిర్వహించారు. భారతదేశం మొట్టమొదటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ 137వ జయంతిని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవడం ద్వార ఆయన ఆశయాలను నెరవేర్చినట్లని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**నల్లమాడ నవంబర్ 14 ప్రభాతవార్త,**



బాలల దినోవత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాలలో గురువారం బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పోలే వెంకటరెడ్డి, కరస్పాండెంట్ స్వర్ణలత ఆధ్వర్యంలో భారతదేశం మొట్టమొదటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ 137వ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## 57వ గ్రంథాలయ వారోత్సవాలు

**గాండ్లపెంట, నవంబర్14,ప్రభాతవార్త**

మండలంలోని గ్రంథాలయంలో 57వ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొదటిగా బాలల దినోత్సవ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు తర్వాత మండల సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ప్రతిదినము గ్రంథాలయానికి రావాలని కోరారు తర్వాత జిల్లా పరిషత్ తెలుగు ఉపాధ్యాయులు రాజశేఖర్ గారు విద్యార్థుల చేత ప్రార్థన చేయించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టిలపై ఎక్సైజ్‌శాఖ దాడులు

- 1120 లీటర్ల ఊట ధ్వంసం



నాటుసారా ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

**కదిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని బత్తలపల్లి తాండా కట్ల తాండ సమీపంలోని నాటు సారా బట్టిలపై ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు నిర్వహించి 1120 లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి, ఎస్ఐ శ్రీధర్‌లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ మునిస్వామి ఆదేశాల మేరకు ఎఇఎస్ శ్రీరామ్ ఆధ్వర్యంలో దాడులు జరిపామన్నారు. దాడుల్లో బత్తలపల్లి తాండా వద్ద 660 లీటర్ల బెల్లంఊట, తూర్పున 200 లీటర్ల బెల్లం ఊటను, కట్లతాండ సమీపంలో 260 లీటర్ల ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు నాటుసారా భరిత ప్రాంతాలను ఏబిసి కేటగిరిగా వర్గీకరించి ప్రణాళిక ప్రకారం దాడులు చేస్తున్నామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాటుసారాను సమూలంగా ప్రక్షాళన చేయడమే తమ లక్ష్యమని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమి షనర్ నాగముద్దయ్య స్పష్టం చేశారు. పాత ముద్దాయిలను గుర్తించి వారిని బైండోవర్ చేస్తున్నామని సిఐ తెలిపారు. దాడుల్లో ఎస్సైలు దత్తాత్రేయ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ అలీబైక్, ఎస్ఐ హోంసింబ, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లూ మూన్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**కదిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి సమీపంలో బ్లూమూన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీదేవిల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ శివశంకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హరీస్ పాఠశాలలో :** కదిరి రూరల్ మండలంలోని ఎరుకుల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిరణ్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠవాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

## మండల తెలుగు యువత అధ్యక్షులుగా సూరి

**తలుపుల,నవంబర్14,ప్రభాతవార్త**



సూరీ

మండలపరిదిలోని బట్రేపల్లి పంచాయితీలో గల మామిళ్ళవారిపల్లి గ్రామానికి చెందిన ఇడగుట్టు సూర్యనారాయణ (సూరి)ని తలుపుల తెలుగుదేశంపార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎంపిక చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బార్గవరెడ్డి,హిందూపూర్ పార్లమెంటరీ నిర్వాహక కార్యదర్శి గంగరాజు, రత్నమయ్య, శాంబశివ, నరేష్,చౌడప్ప,సురేష్,కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పై ఇంటింటా సర్వే



ఎస్‌సిడి కార్యక్రమంలలో మాట్లాడుతున్న జిల్లా అధికారులు వీరమ్మ

**నల్లచెరువు, నవంబర్ 14 ప్రభాతవార్త:**

నల్లచెరువు ప్రాథమిక ఉపకేంద్రం దగ్గర ఎన్‌సిడి 3.0 వ్యాధులు, దీర్ఘకాలిక జబ్బుల పై గురువారం సిబ్బంది ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించారు. ఎన్సీడీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, వైద్యాధికారి కల్పన, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి దీర్ఘకాలిక జబ్బులైన క్యాన్సర్, బిపి, షుగర్ తదితర జబ్బుల గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానిధులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ అస్వతనాయుడు, జక్కా లక్ష్మీనారాయణ, పిహెచ్ఎన్ భారతి, సూపర్వైజర్ రెడ్డమ్మ, ఎంఎల్‌హెచ్‌పి పి.నశ్రీన్, ఏఎన్ఎంలు సరస్వతి, యోగి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ పిజిఆర్ఎస్ గ్రామసభ



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**తనకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొక్కంటి గ్రామం నందు స్పెషల్ పిజిఆర్‌యస్ గ్రామసభ ఏర్పాటు చేయడమైంది. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ తహసీల్దార్ మలిస్లకార్జున మాట్లాడుతూ గ్రామంలో పాసుబుక్కులు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఆర్జీ రూపంగా అందించాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. వివిధశాఖలకు సంబంధించి 13 అర్జీలు వచ్చినట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నరేష్, విఆర్ఓ, గ్రామ సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## పేకాట రాయుల అరెస్టు ఎస్సై గోపి

**తనకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త**

తనకల్లు మండలంలోని బంగారువారిపల్లి శివారులలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో తన సిబ్బందితో వెళ్లి ముగ్గురిని అరెస్టుచేసి వారి వద్ద నుండి రూ.1,060నగదును స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఎవరైనా మండలంలో పేకాట, మట్కా, అక్రమ మద్యం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

**గాండ్లపెంట నవంబర్14,ప్రభాతవార్త**

మండలంలోని కటారుపల్లి పంచాయతీలో ప్రజా సమస్యల వేదికలో తాసిల్దార్ మాట్లాడుతూ వెంటనే పరిష్కరిస్తామంటూ తాసిల్దార్ బాబురావు పేర్కొన్నారు అయితే సమస్యలు ఉన్నవారు అందరూ వినతులను సమర్పించాలని ఆయన కోరారు.

# రెవెన్యూ సంబంధ సమస్యలను మా దృష్టికి తీసుకురండి

### -గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



గ్రామస్థులతో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

గ్రామంలో రెవెన్యూ సంబంధమైన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని నేరుగా తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సూచించారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలోని సచివాలయంలో గురువారం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, ఎఫ్‌పీ షాపుల ద్వారా నిత్యవసరాల పంపిణీ, మినీ గోకులం షెడ్లకు వచ్చిన దరఖాస్తులు తదితర అంశాలపై ఆరాతీసి ఆయా శాఖల సిబ్బందికు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, లత్తవరం తండా ఉప సర్పంచ్ సుంకమ్మ, ఎఫ్‌పీ షాపు డీలర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో వర్షం

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



సాయంత్రం కురిసిన భారీ వర్షానికి క్లాక్‌టవర్ కూడలిలో నిల్చున్న వర్షపునీరు

ఉరవకొండ ప్రాంతంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం 3.30 గంటల సమయంలో మోదలైన వర్షం ఏకధాటిగా దాదాపు 2 గంటల పాటు కొనసాగగా ఆపై చిరుజల్లులు కొనసాగాయి. భారీ వర్షానికి స్థానిక క్లాక్ టవర్ కూడలిలో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో చిరువ్యాపారులు, వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పుడు కురిసిన వర్షం పప్పుశెనగపంటకు ఎంతోఉపకరిస్తుందని రైతులు చెబుతున్నారు.

# 50 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం-మహిళ అరెస్టు

### -ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ సీఐ ఆర్.రవిచంద్ర

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



పట్టుబడిన కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లతో ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర సిబ్బంది

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో దాడులు నిర్వహించి నరసక్క అనే మహిళను అరెస్టుచేసి ఆమెవద్ద నుండి 50 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన దాడుల వివరాలను వెల్లడించారు. ఈ దాడుల్లో బీఎంపీపీ ఇన్‌స్పెక్టర్ కవిత, ఎస్ఐ పోతులయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు అరికట్టండి

### తాసిల్దార్ కు సిపిఎం నాయకులు వినతి .

కొత్తచెరువు నవంబర్ 14 ప్రభాత వార్త...

మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో ధర్మవరం రోడ్డు 384 సర్వే నెంబర్లు కేటాయించిన లేఅవుట్ నందు అంగన్వాడీ సెంటర్ల ,పాఠశాలల . దేవాలయాలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమి స్తున్నారు. ఈ అక్రమాలను అరి కట్టాలని కోరుతూ గురువారం మండల తాసిల్దార్ నీలకంఠా రెడ్డికి సిపిఎం నాయకులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఇంటి పట్టా స్థలాలలో చాలా అక్రమాలు జరుగాయన్నారు. ఇంటి పట్టాలు స్థలాలపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బ్యాళ్ల అంజి సిపిఎం నాయకులు ముత్యాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యా సభ్యులు పవన్ ఐద్వా నాయకులు శ్రావణి సిఐటియు మండల కార్యదర్శి శంకర్ రెడ్డి పెద్దన్న కేశవ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల ప్రమాద బీమా

కొత్తచెరువు. నవంబర్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భవిష్యత్తును దృష్టి ఉంచుకొని వారికి భరోసాను కల్పిస్తూ కేవలం వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు తెలుగుదేశం పార్టీ ఉత్తర్వులు మేరకు పుట్టపర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టడం జరుగుతుందనీ టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు తెలిపారు గురువారం ఉదయం కొత్తచెరువు మండల కేంద్రంలోని మేదర వీధి లో స్టోర్ డీలర్ కేశప్ప వలిపి శ్రీనివాసులు మహిళా లీడర్ గాయత్రి తదితరులతో కలిసి సభ్యత్వ నమోదు చేపట్టారు.

# గ్రంథాలయంలో ఘనంగా నెహ్రూ జయంతి

### చిత్రపటానికి నివాళులర్పించిన ఎంఈఓ అరుణ

కనగానపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ అరుణమ్మ, లైబ్రేరియన్ గోవిందు.

మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు గురువారం 57వ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా అలాగే బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మండల గ్రంథాలయ అధికారి గోవిందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ మాట్లాడుతూ స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ దాదాపు రెండు దశాబ్దాల కాలం పాటు ప్రధానిగా దేశానికి సేవలు అందించారని ఆయనకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమాభిమానం అని ఆయన జయంతిని భారత్ ప్రభుత్వం బాలల దినోత్సవం జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని ఆయన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిల్లే భాస్కర్ , హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ , ఉపాధ్యాయులు మంజునాథ, బాబ్జాన్, సూర్యనారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# పిల్లలకు మెరుగైన వసతులు కల్పించి జాగ్రత్తగా చూసుకోండి

### - ఆర్డీటీ మనోవికాస కేంద్రంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



ఆర్డీటీ మనోవికాస కేంద్రంలో బుద్ధిమాంద్యం పిల్లలకు చాక్లెట్లను పంచుతున్న మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

బుద్ధిమాంద్యం పిల్లలకు మెరుగైన వసతులు కల్పించి వారిని జాగ్రత్తగా చూసుకోవాలని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి సూచించారు. పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయం ఆవరణంలోగల బుద్ధి మాంద్యం పిల్లల మనోవికాస కేంద్రంలో గురువారం జాతీయ బాలల దినోత్సవంను నిర్వహించి పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుద్ధిమాంద్యం పిల్లలతో ముచ్చటించి మేజిస్ట్రేట్ వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం విశిష్టతను తెలియజేసిన న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనో వికాస కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ అథ్లెటిక్స్ బంగారు పతకం విజేత సుధీక్షకు ఘన సన్మానం

### - సుదీక్షను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు రాణించాలని పలువురి పిలుపు

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



జూనియర్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన వి.సుధీక్షను సన్మానిస్తున్న దృశ్యం

జూనియర్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకంను సాధించిన రాకెట్ల గ్రామానికి చెందిన విద్యార్థిని వి.సుధీక్ష (వి.శ్రీధర్‌రెడ్డి, వి.లలిత దంపతుల కుమార్తె) మండల పరిధిలోని రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కర్నాటక రాష్ట్రం బెంగళూరులో ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వి.సుధీక్షకు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఆమె సాధించిన విజయాలను పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెంకటస్వామి విద్యార్థులకు తెలియజేశారు. సెప్టెంబర్ 13న జరిగిన సౌత్ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 400 మీటర్ల రిలే పరుగు పందెంలో వి.సుధీక్ష, నియోల్ బృందం అండర్-20 విభాగంలో బంగారు పతకం సాధించారన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 11న బుధవారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో 11.92 సెకెండ్లలో లక్ష్యాన్ని ఛేదించి సిల్వర్ మెడల్ సాధించి జాతీయ రికార్డు నెలకొల్పిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఎం.అశోక్‌కుమార్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వ్యాపారాలు నిర్వహించుకోండి

### - తోపుడు బండ్ల వ్యాపారులతో ఎస్ఐ పి.జనార్ధన్‌నాయుడు

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



చిరువ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్ఐ పి.జనార్ధన్‌నాయుడు

పట్టణంలోని క్లాకటవర్, చర్చి, వైఎస్సార్, తెలుగుతల్లి విగ్రహాల సరి కిల్లు, చాబాల రోడ్డు, పాత బస్టాండ్, గుంతకల్లు రోడ్డు తదిర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు నిర్వహిం చుకోవాలని యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు సూచించారు. గురువారం ఆయన స్థానిక క్లాకటవర్‌వద్ద ఏఐటీయూసీ అనుబంధ తోపుడు బండ్ల యూనియన్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు చేయడంవల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రోడ్డు ప్రక్కన ఎవరికీ ఇబ్బందులు లేకుండా బండ్లు పెట్టుకోవాలన్నారు. దుకాణాలవద్ద వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి స్థలం వదలి బండ్లు పెట్టుకోవాలన్నారు. వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిరువ్యాపారులు, వాహనదారులు పోలీస్‌శాఖతో సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్, తోపుడు బండ్ల యూనియన్ నాయకులు చక్రధర్, గంగాధర్, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆదీనంలో పని చేయుచున్న శాఖ గ్రంథాలయం రామగిరిలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి మండల విద్యాధికారి బి.శ్రీనివాసులు, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ సౌమ్యలత, జూనియర్ కాలేజీ లెక్చరర్ నాగభూషణం, తెలుగుదేశం పార్టీ నాయకులు జి.శీనా, పేపర్ శీనా, మనోహర్ పాల్గొని మొదటిగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం ఎం.ఈఓ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విశాల హృదయంతో ఆలోచించాలని, సంకుచిత బావాలు వదిలేయాలని, ప్రతి ఒక్కరిలో మంచిని మాత్రమే తీసుకోవాలని అలా ఆలోచించాలంటే పుస్తకమే సరైన ఆయుధం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేష్, విద్యార్థిని, విద్యార్థులు, రామాంజినేయులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# శివాలయంలో ధ్వజస్థంభం ప్రతిష్ఠాప

గుడిబండ నవంబరు 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఫళారం గ్రామంలో శివుని ఆలయ ఆవరణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళాశాలను ఊరేగించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి వీరగాస నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్రమిత అసంక్రమిత వ్యాధులు, నిమోనియా పై అవగాహన..

సత్య సాయి జిల్లా వైద్యము నవంబర్ 14 ప్రభాతవార్త:

పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బత్తలపల్లి, పెదబల్లి, కోట్లపల్లి, నిడిమామిడి గ్రామాలలో గురువారం సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్, నిమోనియా, పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారణ సులభతరమవుతుందని, మంచి అలవాట్లు ఆరోగ్య కరమైన ఆహారంతో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చునని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ధూమపానం ,మత్తు పానీయాలకు దూరంగా ఉండి మానసికంగా, శారీరకంగా,ఆరోగ్యంగా ఉండవచ్చును అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచిత క్యాన్సర్ స్కానింగ్ ఇంటి వద్దనే వైద్య ఆరోగ్య సిబ్బంది వచ్చి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్వైజర్లు వెంకటరమణ ,చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పి లు సత్యమ్మ, రాధ, విజయభాస్కర్, సుస్మిత అంగన్వాడీ టీచరు చిన్న కృష్ణమ్మ, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మీదేవి, లక్ష్మీ నరసమ్మ, పద్మావతి, వాణిబాయి పాల్గొన్నారు.

# ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

కనగానపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



ఎస్ఐకు పుష్ప గుచ్ఛం అందిస్తున్న టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, నాయకులు

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు గురువారం ఇటీవల నూతన శ్రీ। గా పదవి బాధ్యతలు చేపట్టిన మహ్మద్ రిజ్వాన్ ను టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, నియోజక వర్గ కోఆర్డినేటర్ వేపకుంట సుధాకర్ ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు పుజారి రాజాకృష్ణ యాదవ్, బిల్లె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బత్తలపల్లిలో ఏపీయూడబ్ల్యూజే సమావేశం

బత్తలపల్లి, నవంబర్14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ లోని విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు తెలిపారు. బత్తలపల్లి జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్కే కళ్యాణమండపంలో ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ పత్రలకు చెందిన పాత్రికేయులు అందరూ ఈ సమావేశమునకు హాజరు కావలెనని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ధర్మవరం డివిజన్ కమిటీ ఏర్పాటు, ఇంటి పట్టాలు, జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రాయితీ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపైన చర్చించడం జరుగుతుందన్నారు.

# చిన్నారులపై జరిగే అత్యాచారాలను అరికడదాం

### - ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు

బత్తలపల్లి, నవంబర్14 ప్రభాతవార్త



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

చిన్నారులపై జరిగే అత్యాచాలను అరికట్టేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బంది,మహిళా పోలీసులతో చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల చిన్నారులపై వివిధ రూపాలలో అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయనన్నారు. డివిజన్ పరిధిలో ఇటువంటి సంఘటనలు రాబోయే రోజులలో ఎక్కడా జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. మహిళా పోలీసులు నియమింపబడిన గ్రామాలలో జరిగే చిన్న చిన్న సంఘటనలు కూడా ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్లకు సమాచారం చేరవేయాలి అన్నారు. బ్యాడ్ టచ్,గుడ్ టచ్ లపై చిన్నారులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా పోలీసులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అందుకు స్పందించిన డిఎస్పి మహిళా పోలీసులకు ప్రభుత్వం ప్రత్యేకంగా జాబ్ చాట్ కేటాయించలేదని ప్రభుత్వం ఏ పనులు అప్పజెప్పినా చేయక తప్పదని మహిళా

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయండి పిడి పార్థసారథి

మడకశిర నవంబర్ 14 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు

ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోను భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ పేర్కొన్నారు. మడకశిర పట్టణం లోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో గురువారం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకొనుటకు అర్హత సాధించడానికి అవసరమైన సాధారణ సభ్యులను పార్టీ లో చేర్పించడానికి నాయకులు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ హనుమంతప్ప, కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి చంద్రశేఖర్, తిరుపతి జిల్లా ఇన్చార్జి పిడి పార్థసారథి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మేడం వరప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హస్నాపురం చంటి, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎన్ ఆర్. హనుమంతప్ప స్టేట్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ చంద్రశేఖర్ కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా గుడిబండ మండల అధ్యక్షులు ఉమేష్ మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి జిల్లా ఉపాధ్యక్షురాలు జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లంకప్ప అమరాపురం మాజీ మండల అధ్యక్షులు వీరప్ప పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రవీంద్ర మంజు హేమావతి రాజు నర్సింహప్ప రాజన్న హనుమంతు వీరన్న సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి వచ్చిన రబీ విత్తన వేరుశనగ

అమరాపురం నవంబర్ 14 ప్రభాతవార్త



వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న దృశ్యం

మండలానికి రబీ వేరుశనగ విత్తన కాయలు 350 క్వింటాల్ వచ్చినట్లు వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. వేరుశనగ పంటను బోరు బావుల కింద సాగు చేసుకునే రైతులకు నేటి నుండి విత్తన వేరుసెనగ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది అన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రానికి 76 సంచుల చొప్పున ఇప్పటివరకు మండలానికి 1140 సంచులు రావడం జరిగిందని ఒక సంచి పూర్తి ధర 2880 అందులో 40 సబ్సిడీ ధర1152 పోను రైతు వాటా 1728 ధర చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక రైతుకు గరిష్టంగా మూడు సంచులు ఇవ్వడం జరుగుతుంది. అవసరమైన రైతులు మీ రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండలానికి వచ్చిన వేరుశనగ విత్తన కాయలను టిడిపి మండల కన్వీనర్ గణేష్ ,మాజీజెడ్పిటిసి నరసింహమూర్తి ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, సర్పంచులు లోకేష్, ధనుంజయ, నాయకుడు మల్లికార్జున తదితర నాయకులు పరిశీలించారు.

# ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

అమరాపురం నవంబర్ 14 ప్రభాతవార్త



వారోత్సవాల పత్రికల విడుదల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం గ్రంథాలయం నందు 57వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం లైబ్రేరియన్ సి ఇబ్రహీం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవంను గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పాఠకులు గ్రంథాలయ అధికారుల సమక్షంలో వారోత్సవాల గోడపత్రికలను విడుదల చేశారు. బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠకులు వాహిద్ , సచివాలయ మేస్త్రి గోవింద్, గ్రంథాలయ అధికారి సి ఇబ్రహీం, నాగేంద్రప్ప సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇనగలూరులో రెవెన్యూ గ్రామ సభ

అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త



రెవెన్యూ గ్రామ సభలో పాల్గొన్న తహశీల్దారు

ప్రభుత్వం రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా గ్రామ సభలను నిర్వహిస్తోందని అందులో భాగంగా ఇనగలూరు గ్రామంలో తహశృల్దారు సుబ్బారావు అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సంద్బంగా తహశీల్దారు మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యలు పట్టాదారుపాసుపుస్తకాలు, రెండు లక్షల ఖాతా, జేసి లాగిన్‌లలో ఉన్న సమస్యలను గురించి రైతులు సభలో సమస్యలను తెలిపారని ఆ సమస్యల పరిష్కారం కోసం తామంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, విఆర్ఓ దొడ్డేగౌడ్, నాయకులు కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త



బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న కార్యదర్శి

కెజిఎ గుప్తా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని కార్యదర్శి విద్యార్థులకు తెలిపారు. 1889 నవంబర్ 14న నెహ్రూ జన్మించారని, చిన్నారులంటే మక్కువ ఎక్కువని, ఎప్పుడూ చిన్నారులకు గులాబీ పూలు అందించేవారని, వారు వేసుకునే కోర్టులో కూడా గులాబీ పువ్వు పెట్టుకునే వారని తెలిపారు. చిన్నారులంటే ఇష్టం ఎక్కువ కావున విద్యార్థులతో ఎక్కువ కాలం గడిపేవారని, వారి పుట్టిన రోజును ప్రభుత్వం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటోందని తెలిపారు. భారతదేశానికి మొదటి ప్రధాని అని, భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి పోరాటం చేసిన వారిలో నెహ్రూ కూడా ఉన్నారని తెలిపారు. బాలల దినోత్సవం జరుపుకుంటున్నది ఎందుకంటే అనే విషయాన్ని వారు వివరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం పిల్లలకు స్వీట్లను పంపిణీ చేశారు. కోఆర్డినేటర్ శివప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్, ప్రధానోపాధ్యాయులు బద్రి, ఉపాధ్యాయులు నెహ్రూ గురించి పిల్లలకు వివరించారు.

# ఘనంగా బాలల దినోత్సవం

పెనుకొండ నవంబర్ 14 ప్రభాతవార్త



జవహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలుగుదేశం నాయకులు

పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల యందు గురువారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది . పట్టణ తెలుగుదేశం నాయ కులు పాఠశాల సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ భారత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ గారి దేశానికి చేసిన సేవలు మరువలేవని, నేటి బాలలే రేపటి పౌరులు అని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాలకు వెళ్ళే విధంగా విద్య ను అభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, అదేవిధంగా గురుకుల పాఠశాల అభివృద్ధికి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కృషి ఎంతో ఉంది అని,గతం లో పాఠశాల లో మౌలిక వసతులు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా 4 నెలలు కాలం లోనే ఆమె సొంత నిధులతో మరమ్మతులు పనులు ,అదనపు గదుల నిర్మాణం పూర్తి చేస్తున్నదని తెలిపారు . కార్యక్రమంలో ఎం జె పి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టీ.ఆనంద్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాధర్ , పట్టణ తెదేపా అధ్యక్షులు శ్రీరాములు రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ ,త్రివేంద్ర ,బాబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ లక్ష్మీదేవి షౌకత్, డ్వాక్రా రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, కృష్ణ మూర్తి,పి.శ్రీనివాసులు,అంద్రూస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో విద్యార్థి గౌతమ్ మృతి

**రాయదుర్గం రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**



ఆసుపత్రిలో మృతి చెందిన విద్యార్థి గౌతమ్

మండల పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన కావలి ప్రభాకర్ శైలజ కుమారుడు కావలి గౌతమ్(08) డెంగ్యూ జ్వరంతో గురువవారం మృతి చెందాడు. విద్యార్థి గౌతమ్‌కు జ్వరం రావడంతో ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ తో వారం రోజుల తర్వాత నిమోనియా వ్యాధితో గురువారం తెల్లవారుజామున 5,6గంటల మధ్య వెంటిలేటర్ పై సవేరా ఆసుపత్రిలో ప్రాణాలు వదిలాడు. ఈ విద్యార్థి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. తన అక్క నవ్యశ్రీ డేగ్యూ జ్వరంతో బళ్లారి ఆసుపత్రిలో చికిత్స తీసుకుని రెండు రోజుల క్రితం కొలుకుంది. గతంలో నిమోనియాతో ఇంకో విద్యార్థి ఇదే గ్రామంలో మృతి చెందాడు. గ్రామ సభలో విష జ్వరాల పై గ్రామస్థులు, అధికారులకు తెలియజేసినా ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వైద్య అధికారులు నిర్లక్ష్యం ఖరీదు ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు బలి అవుతున్నారన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న ఒక్క కొడుకు మృతితో తల్లిదండ్రులు కడుపుకోతను ఎవరూ తీరుస్తారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మండల వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల డైయేరియా, డెంగ్యూ భారిన పడి ప్రాణాలు మృత్యువాత పడుతున్నా జిల్లా వైద్యాధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా వైద్యాధికార బృందం మేలుకొని మండల పరిధిలో అన్ని గ్రామాలల్లో వారానికోసారి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు నిలపాలని కోరుతున్నారు.

## నా స్థలాన్ని నాకు ఇప్పించండి

**రాయదుర్గం రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**

పట్టణంలోని కోటలో ఉన్నమారెమ్మ దేవాలయం వద్ద నివాసం ఉంటున్న దొంబర గంగమ్మకు 2011లో ప్రభుత్వం సర్వే నెంబర్ 37లో బిటిపి లేఅవుట్‌లో ఇంటి స్థల ధృవీకరణ పత్రం మంజూరు చేసిందని, నాటి నుండి నేటి వరకు స్వాదీన భవనంలో ఉంటూ పునాదులు కూడా వేసుకున్నామని అయితే ఈ నెల 12వ తేదీన రాత్రి 10గంటల సమయంలో బిటిపి లేఅవుట్‌లో నివాసం ఉంటున్న నాయకుల హరి, అతని బంధువులు నాయకుల గంగప్ప, నాయకుల నాగమ్మ, నాయకుల తిప్పేస్వామి, వాల్మీకి నగర్ నివాసి నాయకుల తిప్పేస్వామి, లలితమ్మలు కలిసి దౌర్జన్యంగా మా స్థలములోకి ప్రవేశించి స్థలమును ఆక్రమించుకొనే ప్రయత్న చేశారన్నారు. కావున తహసీల్దార్ స్పందించి ఆక్రమించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, మాకు న్యాయం చేయాలని బాధితురాలు దొంబర గంగమ్మ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ప్రతి విద్యార్థి బాల్యం నుండే ఆరోగ్య సూత్రాలు పాటించాలి.

**రాయదుర్గం, నవంబర్ 14 ప్రభాతవార్త:**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

ప్రతి విద్యార్థి బాల్యం నుండి ఆరోగ్య సూత్రాలు పాటించడము అల వాటు చేసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. గురువారం మండలం లోని పల్లేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం మరియు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు కాటు వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాసకోశకు సంబంచిన జబ్బులు క్షయ, స్వైన్‌ఫ్లూ జబ్బుల నుండి, డయేరియా నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. అప్పుడే వండిన ఆహారం అప్పుడే తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

**డి.హీరేహాళ్, నవంబర్ 14 ప్రభాతవార్త:**



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులుఅర్పిస్తున్న దృశ్యం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిణి హెచ్. ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం డి.హీరేహాళ్ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారిణి ఆహ్వానం మేరకు జ్యోతిబాపూలే ప్రధానోపాధ్యాయురాలు షాహిదా పాల్గొన్నారు. బాలుల దినోత్సవం పురస్కరించుకొని ముందుగా మన దేశ మొదటి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన ప్రతిభ పాటవాలను ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, జ్యోతిబాబుపూ ఉపాధ్యాయ బృందం సౌజన్య, వాణి, శోభా, మహాలక్ష్మి, రోజా పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ ఉత్సవాలు.

**కణేకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త:**



నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కణేకల్లు శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని మొదటిగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తకసంపదను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ఎక్కడ అందుబాటులో లేని పురాతన పుస్తకాల గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయన్ని తెలిపారు. అలాగే తాను సాహిత్య మీద మాక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగిందని, ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలని, టెక్నాలజి ఎంతపెరిగిన పుస్తకం విలువ ఇంకా తగ్గలేదని తెలియజేశారు. ఎంతపెరిగినా పుస్తకం విలువ ఇంకా తగ్గలేదు అని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రాకాల పుస్తకాలు చదవాలని, ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని చిన్న పుస్తకం చదవడం ద్వారా కూడా ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని తెలియజేశారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తాయని, ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి.వన్నూరుస్వామి, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియను రద్దు చేయాలి... సిపిఎం

### ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా.

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:**



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక తహసీల్దారు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియను రద్దు చేయాలని, విద్యుత్ ట్రూఆప్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని ప్రజా సమస్యలపై ప్రజా పోరులో భాగంగా సీపీఎం నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ ఏఓ ఎన్.ఈశ్వరమ్మకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటి సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పలు జిల్లాలలో ప్రభుత్వం కార్యాలయాలకు మందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారు. ప్రస్తుతం చిన్న మధ్యతరగతులు వ్యాపార సంస్థలతో సహ అందరికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నారన్నారు. నివాస గృహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆ నేతలు మీటర్లు పగలగొట్టాలని కూడా పిలుపునిచ్చారు. కానీ ఇప్పుడు అదాని, ఫీర్డి సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి, వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని ఆనాడు ఆరోపించారు. నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మకద్రోహమే,అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసీపీ, నేడు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగించడాన్ని సీపీఎం పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టకుండా చర్యలు తీసుకోవవాలని, లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి రఘు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సీపీఎం, సిఐటియూ నాయుకలు ఈశ్వర్, రామచంద్ర, అశోక్, మహేష్, విక్రమ్, గోపాలప్ప, సిద్దా, వంశీ, నాగరాజు, ఈస్మేల్, బాషా, నవీన్, ఇషాక్, నరసింహా, ఒంటిమిద్ది గోవిందప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చుమర్రిలో ఇసుకను పరిశీలించిన ఆర్డీఓ వంతబాబు

**కణేకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త:**



ఇసుకను పరిశీలిస్తున్న ఆర్డీఓ వంత బాబు

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో త్వరలోనే ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తామని ఆర్డీఓ వసంతబాబు తెలిపారు. గురువారం ఆర్డీఓ వంతబాబు రచ్చుమర్రి గ్రామంలోని ఇసుక రీచ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వసంతబాబు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు రచ్చుమర్రి గ్రామంలోని ఇసుకను పరిశీలించడానికి వచ్చామన్నారు. త్వరలోనే ప్రైవేటు ఏజెన్సీ వాళ్లను టెండర్లకు పిలిచి ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్డీఓ వసంతబాబు తోపాటు తహసీల్దార్ పణికుమార్, పంచాయితీ సెక్రెటరీ వరలక్ష్మి, రచ్చుమర్రి సర్పంచ్ రుద్రముని, విఆర్ఓ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

**గుంతకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త**



సర్వేకార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి

ఉచిత క్యాన్సర్ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "అందరికి క్యాన్సర్ పరీక్షలు"లో భాగంగా గురువారం బెంచికొట్టాలలో ఆయన క్యాన్సర్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు హెల్త్ కార్యదర్శులు, ఆశాకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రొమ్ము, నోటి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లపై సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ నుండి రక్షణ పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కార్యదర్శి పద్మావతి, ఆశాకార్యకర్త ఉష, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిపిఎం పార్టీ ప్రజాపోరు

**గుంతకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం గురువారం తో ముగిసింది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యావసరధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. విద్యుత్‌చార్జీలు పెంచమంటూనే కూటమి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై 20 వేల కోట్ల భారం మోపిందన్నారు. ఇసుక, మద్యం రేట్లతో పాటు మహిళలు, దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. అలాగే జిల్లాలో సాగునీటి వనరుల కోసంరాష్ట్ర బడ్జెట్‌లో 7వేలకోట్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలను కట్టడి చేయడంతో పాటు దాడులను అరికట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతిప్రసాద్, కసాపురం రమేష్, సురేష్, చంద్ర, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**తాడిమర్రి, నవంబర్ 14 ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో తాడిమర్రి కార్యాలయ సిబ్బంది గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాలలోభాగంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకోవడం హర్షనీయమని, మన దేశమొదటి ప్రధాని నెహ్రూకి చిన్నపిల్లలు అంటే ఇష్టమని ఆయన కోరిక మేరకు ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శీనానాయక్ మాట్లాడుతూ. 14 నుంచి 20వ తేది వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతిభాభారతి, సౌభాగ్య, రోజా, రోజామణి, వాణి, హేమలత, కళావతి, సుధామణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పెంటాథ్లిన్ జట్టుకు ఎంపికైన గుత్తి విద్యార్థి

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

గుత్తి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జ్యోతిలక్ష్మి అనే విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. శ్రీకాకుళంలో ఈ నెల 8,9,10 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పెంటాథ్లిన్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రతిభ చూపిన విద్యార్థిని ఎంఇఒ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు సరోజ, శకుంతల, శ్యామల, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## పుస్తకపఠనంతో విజ్ఞానం పెంపు

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**



గ్రంథాలయ అధికారి మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పుస్తక పఠం దోహదపడు తుందని గ్రంథాలయ అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. పౌరగ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పాఠకులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయ అధికారి సుబ్బన్న, టీచర్ శ్రీనివాస్, సామాజిక సేవా కార్యకర్త మహమ్మద్‌సలీం, సిద్ధార్థ, కంబగిరి, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు ఘనస్వాగతం

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**



టిసి వరుణ్‌కు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

అనంతపురం - హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియామకమైన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు గురువారం జిల్లా సరిహద్దులో టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఘనస్వాగతం పలికారు. బాటసుంకులమ్మతల్లి దేవస్థానానికి చేరుకోగానే ఆయనకు టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ వాసగిరి మణికంఠ, బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, తదితరులు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. జనసైనికులు ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం టిసి వరుణ్ ఎన్‌డిఎ కూటమి నాయకులతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి భారీ ర్యాలీతో అనంతపురం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎంకె చౌదరి, పాటిల్ సురేష్, పవన్ శేఖర్, పోతురాజు, చిన్నవెంకటేష్, బ్రహ్మయ్య, మూలింటి బాలకృష్ణ, నారాయణరెడ్డి, రామాంజనేయులు, ప్రతాప్, శీన, లక్ష్మణ్, బాష, గుత్తి, గుంతకల్లు మండలాల కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ రమేష్

**గుమ్మఘట్ట, నవంబర్ 14 ప్రభాతవార్త:**



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని పూల కుంట, రంగసముద్రం, తాళ్లకేర గ్రామాలల్లో సచివాలయం పరిధిలోని ఉన్న ప్రజలకు మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ క్యాన్సర్ పరీక్షలను తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. మిగిలిన అన్ని సచవాలయం నందు ఆయా ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి మరియు ఆశా సిబ్బంది పాల్గొని కార్యక్రమంను మొదలు పెట్టారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం-స్క్రీ నింగ్‌తో సాధ్యమని తెలిపారు. ఇంటి వద్దనే 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి మరియు ఆశా సిబ్బంది క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్ పరీక్షలు, రొమ్ము పరీక్షలు మరియు గర్బసాయి పరీక్షలు ఉచితంగా చేశామన్నారు. నిర్ణయించిన రోజుల్లో ప్రతి సచివాలయంలో రోజుకు 5ఇల్లులు సర్వేచేసి వివరాలను అన్ని ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, అనుమానము ఉన్న క్యాన్సర్ వారిని క్యాన్సర్ హాస్పిటల్‌కు రేఫర్ చేయాలన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ సందేశ్ మరియు సిహెచ్ఓ మురళిధర్ పాల్గొని పర్యవేక్షించారు.

## రాయితీ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**గుంతకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త**

రబీ సీజన్‌లో వేరుశనగ సాగుచేసే రైతులు రాయితీ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో ఆధార్‌కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిని స్వాతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎకరం వున్న రైతులకు 30 కిలోల బస్తాలు రెండు, ఎకరంపైన వున్న వారికి 3 బస్తాలు ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక క్వింటా ధర 9600 రూపాయలు కాగా 40 శాతం రాయితీతో 5760 రూపాయలను రైతు చెల్లించాల్సి వుంటుందని ఏఓ తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**



బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నసనకోట గురుకుల పాఠశాలలు జరిగిన బాలల దినోత్సవానికి ముఖ్య అతిథిగా పరిటాల సునీత ధర్మవరపు సరస్వతి, స్థానిక సర్పంచు లలితమ్మ ఎస్ఎంఎల్ చైర్మన్ ఎస్ సుగుణమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్‌కుమారి ఎస్.అకునాబేగం, ఆర్ట్స్/కాస్ట్ టీచర్ పి.శోభ, వైస్ సర్పంచు జె.గంగాధర్‌నాయుడు జూనియర్ అసిస్టెంట్ సి.సుధాకర్ టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలల్లో సుమారు 250 మందికి నేషనల్ ఆర్ట్స్ కాంపిటీషన్‌లో వచ్చిన షీల్డ్స్, సర్టిఫికెట్స్‌ను ముఖ్య అతిథులు చేతులు మీదుగా ప్రధానం చేశారు. ఆర్ట్/క్రాఫ్ట్ టీచర్ పి.శోభను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పిల్లలు ఉత్సాహంగా ఆటపాటలతో అలరించారు.

## అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**ధర్మవరం, నవంబర్ 14 ప్రభాతవార్త**



కుణుతూరు లే అవుట్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం- హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా నిర్మించిన ధర్మవరం మండలం కుణుతూరు లే అవుట్‌లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం శ్రీ సత్యసాయిజిల్లాలోని ధర్మవరం మండలం కుణుతూరు వద్ద అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌ను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా లే అవుట్‌లోని రోడ్లను పరిశ్రీలించి రోడ్ల విస్తీర్ణం, నాణ్యత, వాటిలో వాడిన మెటీరియల్ గురించి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లే అవుట్‌లో కల్వర్టులు, డ్రైనేజీ వ్యవస్థ పనులను నాణ్యతగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌరీ శంకర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దుశ్యంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కునుకుంట్లకు పరిటాల శ్రీరామ్ రాక

**తాడిమర్రి, నవంబర్ 14 ప్రభాతవార్త**

తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలో సాగునీరు లేక నిర్జీవంగా మారిన నీటి కుంటకు పిఏబిఆర్ కాలువ ద్వారా నీరు ఇవ్వాలని ఆ ఊరి గ్రామస్తులు పరిటాల శ్రీరామ్‌ని గురువారం ధర్మవరం పార్టీ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. పిఏబిఆర్‌కాలువ నుంచి నీటికుంటకు నీరు వచ్చే విషయాన్ని నేను స్వయంగా పరిశీలించడానికి గ్రామానికి వస్తానని రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం గ్రామానికి వస్తున్నట్లు రైతులకు ఆయన తెలిపారు. గత కొన్నేళ్లుగా కుంటలో నీరు లేక భూ గర్భ జలాలు ఇంకిపోయి బోర్లలో నీటి లభ్యత తగ్గిపోయిందన్నారు. తాడిమర్రి మండలంలో ఉన్నప్పటికీ నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ సారి ప్రాజెక్టుల్లో నీరు నిల్వ ఉన్న దృశ్యా, ఈ సంవత్సరమైనా కాలువలకు నీరు వచ్చేలా అధికారులను, ప్రజా ప్రతినిధులను ఒప్పించేలాచూడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన రైతులకు ఆయన హామీ ఇస్తూ ఈ విషయాన్ని జలవనరుల శాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలు, శ్రీరామ్ కార్యక్రమానికి తరలి రావాలని మండల కన్వీనర్ కూచి రాము, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష కోరారు.

## ధర్మవరం చెరువు మొదటి మరువ వద్ద రోడ్డు నిర్మాణానికి చర్యలు

**ధర్మవరం, నవంబర్ 14 ప్రభాతవార్త**



రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి కార్యాలయ సిబ్బంది

ధర్మవరం చెరువు మొదటి మరుగు వద్ద ధ్వంసమైన రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ కార్యాలయ సిబ్బంది గురువారం ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ధ్వంసమైన ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వార్త పత్రికలో రావడంతో మంత్రి వెంటనే స్పందించి సిబ్బందికి తెలియజేయడంతో ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురై పాడైపోయిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న పలువురు ద్విచక్ర వాహనదారులు జారిపడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణం కోసం ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులతో అంచనా వేయాన్ని అడగగా రూ.40 లక్షలు అవుతుందని వారు తెలిపారు. ఈ విషయానిన మంత్రి దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్‌చార్జ్ హారీష్‌బాబు, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, మున్సిపల్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో టిడిపి బలం తెలిసేలా సభ్యత్వాల నమోదు జరగాలి

### - ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, నవంబర్ 14 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం ముందుండాలని, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఇతర నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. ప్రాంతాల వారీగా సభ్యత్వ నమోదు ఇప్పటి వరకు ఎంత మేర జరిగిందన్నది అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికే మన బలం ఏంటన్నది దేశమంతా తెలిసిందన్నారు. ఇలాంటి సమయంలో కార్యకర్తలకు అండగా ఉండటానికి పార్టీని మరింత క్రమ శిక్షణతో నడిపించేందుకు సభ్యత్వ నమోదు చాలా కీలకమన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే సభ్యత్వ నమోదు చేయించుకోవచ్చని దీని వలన 5 లక్షల వరకు భీమా సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు 10వేలు కుటుంబ పెద్దకు ఏమైనా జరిగితే వారింట్లో పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్ట్ తీసుకుంటుందన్నారు. భవిష్యత్‌లో ఏవైనా పదవులు ఇవ్వాలన్నా, వారికి తగిన గుర్తింపు ఉండాలన్నా పార్టీ సభ్యత్వ నమోదు ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి విషయాల్ని క్షేత్రస్థాయిలో వివరించి మన పార్టీపై సానుకూలంగా ఉన్నవారితో సభ్యత్వ నమోదు చేయించాలని శ్రీరామ్ సూచించారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**అమరాపురం, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులతో నృత్య ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు.

